Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 216 | Friday : 01.08.2025 | Price : 3/- | Pages : 4


అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :216 | శుక్రవారం 1 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774




## దేశ ప్రయోజనాలే ముఖ్యం

- ట్రంప్ టారిఫ్ ప్రకటనపై పియూష్ గోయల్
- ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది
- భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం
- "భారత్ మా మిత్ర దేశమే
- కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు

# ఆగస్టు 2న 'అన్నదాత సుఖీభవ'

- రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం..
- ఏపీ రైతాంగానికి ఇది నిజంగా గుడ్ న్యూస్.
- 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు
- అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఇది నిజంగా గుడ్ న్యూస్. 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు సీఎం. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులనూ కేంద్ర ప్రభుత్వం విడుదల - మిగతా3లో



## మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం

- సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు ఆదేశం
- విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని కోర్టు స్పష్టం
- మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని విచారించిన సిట్ అధికారులు
- రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు,,



## వామ్మో.. ఇది విధ్వంసమే

- ట్రంప్ టారిఫ్‌పై శశిథరూర్
- ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని చాలా సీరియస్‌గా పరిగణించాల్సి ఉంది
- అది అమెరికాతో ఉన్న భారత వాణిజ్య ఒప్పందాన్ని విధ్వంసం, విచ్ఛిన్నం చేసే అవకాశం
- 25 శాతం భారత గూడ్స్‌పై విధిస్తూ తీసుకున్న నిర్ణయం మనల్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం



## భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'

- ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదు
- వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయి
- న్యూఢిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాం
- ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుంది

## సీఎంఆర్‌ఎఫ్ నిధులను పక్కదోవ పట్టించారు




- చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని జగన్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించరు
- రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయిన వనరులను దోచుకోవడానికే జగన్ ఆరాట పడుతున్నారు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా, చంద్రబాబు మానవత్వంతో సీఎం సహాయనిధిని పునరుద్ధరించారు.
- మంత్రి నిమ్మల రామానాయుడు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, పాలకొల్లు**

జగన్ ఐదేళ్ల పాలనలో సీఎంఆర్‌ఎఫ్ నిధులను పక్కదోవ పట్టించారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పేదలకు వైద్య సాయం అందించకుండా మానవత్వం మరిచారని మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో గురువారం మంత్రి నిమ్మల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 82 మందికి రూ.61 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయిన వనరులను దోచుకోవడానికే జగన్ ఆరాట పడుతున్నారని దుయ్యబట్టారు. - మిగతా3లో

## జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు రూ.2వేల కోట్ల గ్రాంట్

- ఆమోదం తెలిపిన కేంద్రం
- పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోద ముద్ర
- నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్‌సీడీసీ రూ.20వేల కోట్లు సేకరిస్తుంది
- నిధులను కొత్త ప్రాజెక్టులు, ప్లాంట్ల విస్తరణ, సహకార సంస్థలకు రుణాలు ఇవ్వడం, మూలధన అవసరాలను తీర్చేందుకు రుణాలు



## సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు



- తాము ఎంవోయూలు చేయట్లేదు, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నాం
- దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు
- "2019-24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు
- అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది.
- పెట్టుబడులు రాకుండా ఈ-మెయిల్ పంపించారు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన విజయవంతమైందని, ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. తాము ఎంవోయూలు చేయట్లేదని, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలోనే - మిగతా3లో



## భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

- మోదీ, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసు..
- ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయి
- ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారు
- అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు
- రాహుల్ గాంధీ విమర్శలు..!

## బాబు విషబీజాలు.. ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు

- రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయి
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- తన పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి
- పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉంది



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, నెల్లూరు**

రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు - మిగతా3లో

## పలమనేరు చేరుకున్న మంత్రి బీసీ జనార్ధన్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 31:**
రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖా మాత్యులు బీసీ జనార్దన్ పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి ఇంటికి గురువారం సాయంత్రం చేరుకున్నారు. పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలంలో శుక్రవారం జరగనున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డితో పాటు స్థానిక నేతలు ఘన స్వాగతం తెలియజేశారు.

## మానవహక్కుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిజ నిర్ధారణ కమిటీ



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 31:**
జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి .మునిరత్నం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా పలమనేర్ లో గల మానవ హక్కుల కార్యాలయం నందు దేవరాజ్ అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేకమంది న్యాయమైన సమస్యలు పరిష్కారం కాకుండా బాధితులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మరి కొంతమంది బాధితులు రాజకీయ ఒత్తిళ్ళకు, అధికారుల బెదిరింపులకు గురై దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయం జరిగినప్పుడు న్యాయం కోసం ఎదురుచూస్తున్న వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారి అధిక సంఖ్యలో ఉన్నారని గుర్తు చేశారు. పై తెలిపిన కులాలు వారిపై, దాడులు, వివక్ష, భూ ఆక్రమణలు తదితర విషయాల్లో అన్యాయం జరిగినప్పుడు ఆ కులాలు వారే దళారులకు వచ్చి అన్యాయం చేసిన వారి పక్షాన నిలబడి బాధితులను పనికిరాని, తప్పుడు వాళ్లుగా చిత్రీకరించి మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో ఇలాంటివే అనేకమైన సమస్యలు మానవ హక్కులు సంస్థ దృష్టికి వచ్చాయని వీటన్నిటిని గమనములో పెట్టుకుని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అన్యాయం జరిగిన చోట నిజ నిర్ధారణ కమిటీ పర్యవేక్షించి ఇరు వర్గాలు మరియు గ్రామస్తులతో విచారణ చేసిన పిమ్మట నిజాలను నిస్వార్ధముతో, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా సంబంధిత అధికారులకు రిపోర్టు ద్వారా వెల్లడించడానికి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. కమిటీలో డివి మునిరత్నం, పులి కంటి శ్రీనివాసులు, మణి, దేవరాజు, పార్థసారథి, సోమరాజు, కవిశ్వర్, రమణా రెడ్డి, సాంబశివ, రత్నమ్మ, అమానుల్లా సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు.

ఎన్ వి ఆర్ డిగ్రీ కాలేజీలో

## బజాజ్ ఫిన్సర్వ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్.



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 31:**
పలమనేరు పట్టణంలోని గంగవరం మండలంలో సాయినగర్‌లో గల ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా బజాజ్ ఫిన్ సర్వ్ సంస్థ డిగ్రీ విద్యార్థులకు గత నెల రోజులుగా జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం గురు వారంతో పూర్తి అయినట్లు తెలిపారు ప్రోగ్రామ్ ఇన్చార్జి రామకృష్ణ మాట్లాడుతూ బజాజ్ ఫిన్ ప్రోగ్రామ్ ద్వారా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, కమ్యూనికేషన్లతో పాటు స్కిల్‌లో తమ కంపెనీ నిపుణులు అవగాహన కార్యక్రమం 96 గంటల పాటు జరిగినట్లు, తెలిపారు. విజయవంతంగా శిక్షణా కార్యక్రమం పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం ఉంటుదన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం మా కెరీర్‌కి చాలా ఉపయోగకరంగా ఉందని, మాకు ఈ అవకాశాన్ని అందించిన కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి సుధకి, శిక్షణ అందించిన నిపుణులు సుబాష్, శ్రీకృష్ణ, రామక్రిష్ణ, రాధాకృష్ణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఎం.వి. ఆర్ రెడ్డి ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన గంగవరం తహసీల్దార్



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 31:**
పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని గంగవరం తహసీల్దార్ పి. రేఖా గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఎస్ఆర్ పురం మండలం నుంచి గంగవరం మండలానికి విచ్చేసిన ఆమె విధుల్లో చేరిన అనంతరం మొదటి సారిగా స్థానిక ఎమ్మెల్యేను కలవడం జరిగింది. మండలంలో రెవిన్యూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, గిరిధర్ గోపాల్ తదితరులున్నారు.

## శ్రావణమాసంలో వైష్ణవి దేవికి ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 31:**
మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్లలో గల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి, ఈ క్రమంలో ప్రధాన అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వయంభు వైష్ణవి దేవి అభయ ఆంజనేయస్వామి నాగ భైరవ మూర్తులకు విశేష అలంకరణ పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో వివిధ రకాలుగా పూజలు జరుగుతాయని అమ్మవారి అర్చన కార్యక్రమంలో పాల్గొని కృపకుపాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి, తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## ఎమ్మెల్యేను కలసిన రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 31:**
పలమనేరునియోజకవర్గంలో రెడ్డి అభ్యుదయ సంక్షేమసంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘంసలహాదారు రెడ్డి,వారిఅమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో పలమనేరుశాసనసభ్య లుఅమరనాథ రెడ్డిని ఆయన కార్యాల యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సత్కరించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఆ సంఘంఅధ్యక్షులు : ఎ.జయరాం రెడ్డి (పెద్దవెలుగుటూరు) ఉపాధ్యక్షులు :1)రవిచంద్ర రెడ్డి(కీలపట్ల) 2) చంద్రారెడ్డి(వీ.కోట సి.ఎల్లగరం)జనరల్ సెక్రటరీ :వెంకటముని రెడ్డి (నక్కపల్లి) జాయింట్ సెక్రటరీ:1)వేమారెడ్డి (ముదరం పల్లి)2) గంగాధర్ రెడ్డి (తాతిరెడ్డిపల్లి) కోశాధికారి: పి. మల్లీశ్వర్ రెడ్డి (కాప్పల్లి) వీఆర్వో : ఎన్. శీను రెడ్డి (జరవారిపల్లి) వి.మంజునాథ్ రెడ్డి(కంచిరెడ్డి పల్లి) అడ్వై జర్:1) బి ఎం కిషోర్ గౌడు( బైరెడ్డిపల్లి)2) ఆర్. అమరనాథ రెడ్డి(గంగవరం)3) ఎన్. ప్రతాప్ రెడ్డి(ఏడూరు)4) ఎ.ఎం.రంగనాథ్ (వి.కోట)5) ఆర్. సుబ్రహ్మణ్యం రెడ్డి (పెద్ద పంజని)అధ్యక్షులు: ఎస్. నాగరాజరెడ్డి (ముసళ్ళమడుగు)2) రవి కుమార్ రెడ్డి (ఇల్లూరు)వీరితో పాటు 25మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఇల్లూరు అమరనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బయప్పగారిపల్లి సింగిల్ విండో కార్యవర్గం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 31:**
పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని పలమనేర్ మండలం బయప్పగారి పల్లి సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు గురువారం సాయంత్రం సన్మానించారు. బయప్పగారి పల్లి సింగిల్ విండో చైర్మన్‌గా వెంకటముని రెడ్డి, డైరెక్టర్లుగా భాస్కర్, వెంకట్రామయ్యలు నియమితులయ్యారు. దీంతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, వెంకటరత్నం, జగదీష్ నాయుడు, సెల్వరాజ్, స్వతంత్ర బాబు,కవీంద్రనాయుడు, అమ ర్నాథరెడ్డి,నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.


## ఎంత ఎదిగినా మాతృభూమి ఋణపడి ఉండాలి.. కృష్ణయ్య



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 31:**
ఎంత ఎదిగినా మాతృభూమికి రుణపడి ఉండాలి అని ఆరో ప్లాంట్ జలదాత కృష్ణయ్య అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం మండలం బసిరెడ్డిపల్లి గ్రామంలో భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు నాణ్యమైన త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, చేసి గ్రామానికి మినరల్ వాటర్ అందించడం జరిగిందని కృష్ణయ్య తెలిపారు నేను జన్మించిన బసిరెడ్డిపల్లి గ్రామాల్లో పుట్టి పెరిగాను మరల హైదరాబాద్ వంటి మహానగరంలో స్థిరపడిన నా మాతృభూమికి నేనెప్పుడూ రుణపడి ఉంటాను అని కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ చిత్తూరు జిల్లా అధ్యక్షులు మధుసూదన్, కొత్తపల్లి సర్పంచ్ డిల్లయ్య జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయ్ బాబు,మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 31:**



టిడిపి సీనియర్ నాయకులు చిన్న స్వామి నాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, యువ నాయకుడు రాజాజీ మరియు లక్ష్మి కాంత్ నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అక్రమంగా డంప్ చేసిన ఇసుకను సీజ్ చేస్తాం తాసిల్దార్ లోకనాథ పిల్లై



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 31:**
ఇసుక ను అక్రమంగా తరలిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథ పిల్లై అన్నారు. గురు వారం ఎస్ఆర్ పురంమండలం క్షిరసముద్రం పెద్ద వంకలో జెసిబి ద్వారా ఇసుకను ట్రాక్టర్లో నింపే అక్రమంగా డంపింగ్ చేసిన ప్రదేశాన్ని తాసిల్దార్ పరిశీలించారు. మూడు చోట్ల ఇసుకను డంప్ చేసి ఉండడంతో వాటిని జిల్లా మైనింగ్ అధికారులకు తెలియజేసి దీనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఎక్కడైనా అనుమతి లేకుండా ఇసుక తరలించిన డబ్బు చేసిన చట్టపర మైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కళావతి ఎస్ఆర్ పురం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 31:**
వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పూతలపట్టు, జీడి నెల్లూరు, నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణాల పురోగతి పై హౌసింగ్ అధికారులు, డిఈలు, ఏఈలు, పిఆర్ ఏఈలతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో ఉన్న గృహాలను, లేఅవు ట్లను ప్రతిరోజుఇంజనీరింగ్అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలోపనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలిం చాలని ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పని చేయాలని, పురోగతి సాధించాలని సూచించారు. లబ్దిదారులను ప్రోత్సహించి నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలని చెప్పారు. పేస్ అథెంటికేషన్, స్టేజ్ అప్డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్దిదారులు తెలియజేయాలని చెప్పారు. ప్రతి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెలకు రెండు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని ఆదేశించారు. అదే విధంగా నెలకు నాలుగు ఇళ్ల వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణం పనులు పురోగతి సాధించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్దిదారులు తెలియజేయాలని చెప్పారు. వివిధ లేఔట్ లలో పలు సమస్యలపై ఆరా తీశారు, అప్రోచ్ రోడ్డు కొరకు, విద్యుత్ సౌకర్యం కొరకు, త్రాగు నీటి కొరకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాకు నివేదికలు అందజేసిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, హౌసింగ్ నిర్మాణాల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. హౌసింగ్ అక్కర్లేని లబ్ధిదారుల జాబితాను హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్సీ, బీసీ వర్గాల వారికి రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయంపై మరింత అవగాహన కల్పించాలన్నారు.పూతలపట్టు నియోజకవర్గం సంబంధించి 10,348 ఇళ్ళు మంజూరు కాగా ఇందులో రూ. 14.20 కోట్ల ఖర్చుతో 7,896 ఇళ్లు పూర్తయి నవని, 2217 గృహాలువివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. జూలై నెలకు సంబం ధించి 35 గృహాలు స్టేజ్ కన్వర్షన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కింద 863 మందికి 2.19 కోట్ల ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. జీడి నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి 10,740 2 మంజూరు కాగా ఇందులో రూ.14.54 కోట్లతో 8,057 ఇళ్లు నిర్మాణాలు పూర్తికాబడినయని 2,454 ఇల్లు వివిధ దశలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. జూలై నెలకు సంబంధించి 76 గృహాలు స్టేజి కన్వెన్షన్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కింద 1,191 మంది లబ్ధిదారులకు రూ.3.0 కోట్లు ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈలు, రాఘవయ్య, యోగమత్యనాయుడు, హౌసింగ్ ఏఈ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్మరాజులదేవాలయ నిర్మాణా భూమిపూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 31:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సహకారంతో కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని కర్లగట్ట గ్రామంలో శ్రీ ధర్మరాజుల దేవాలయ నిర్మాణానికి 5.3 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా బుధవారం నాడు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, కుప్పం మునిసిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్ చేతుల మీదగా భూమి పూజ నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సెల్వరాజ్,11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్.డాక్టర్ సుధీర్,ప్రేమ్ కుమార్,విశ్వనాథ్,కుప్పం నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# బాబు విషబీజాలు.. ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీడీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీడీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ



కేసులో చౌవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీడీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటున్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటికైనా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

# లిక్కర్ కేసు... నెక్ట్స్ అరెస్టులేనా

**విజయవాడ :** లిక్కర్ కేసు దర్యాప్తు స్పీడప్ అయింది. మూడు నెలలుగా వరుస పెట్టి అరెస్టులు నడుస్తున్నాయ్. లాస్ట్‌కు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని కూడా సిట్ అరెస్ట్ చేసి జైలుకు పంపింది. ఆ తర్వాత మూమెంటమ్ ఇంకా స్పీడప్ అయినట్లు కనిపిస్తోంది. సాధ్యమైనంత త్వరగా ఈ కేసును పూర్తిగా కోర్టు మెట్లెక్కించే ప్రయత్నం జరుగుతోంది. అంతిమ లబ్ధిదారుడని చెప్తున్న వ్యక్తి టార్గెట్‌గా..పకడ్బందీగా ఆధారాలు, నగదు సీజ్‌తో లిక్కర్ కేసును సిట్ మరింత స్ట్రాంగ్ చేస్తుదంటున్నారు.ఇప్పటివరకు స్కామ్ లేదు..లావాదేవీలు లేవు..అంతా ట్రాన్సపరెంట్‌గా జరిగిందని..తమను ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ వస్తున్నారు వైసీపీ అగ్రనేతలు. లిక్కర్ కేసు నిందితుల అకౌంట్లు, వారి కంపెనీలకు సంబంధించి సిట్ ఇప్పటికే 62.85 కోట్లు విలువ చేసే నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో 11 కోట్ల రూపాయలు పట్టుకుంది. సేమ్‌టైమ్‌లో ఏ4గా ఉన్న వరుణ్‌ను అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసులో ఏ1గా ఉన్న రాజ్‌కసిరెడ్డి ఇచ్చిన ఇన్ఫోతోనే..వరుణ్ అరెస్ట్‌తో నగదు సీజ్ జరిగిందని అంటున్నారు.హైదరాబాద్ శివార్లలోని ఓ గెస్ట్ హౌస్ లో అట్టపెట్టెల్లో దాచిన నోట్ల కట్టలను ఏపీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర శివార్లలోని కాచారం గ్రామంలో సులోచన ఫార్మ్ హౌస్ లో భారీగా నగదు దాచినట్లు అందిన పక్కా సమాచారంతో దాడులు చేసి నగదు సీజ్ చేశారు. ఈ డబ్బు లిక్కర్ స్కాంలో వచ్చిన కమిషన్ డబ్బుగా పోలీసులు చెబుతున్నారు. ఏ40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ పోలీసులు సులోచన ఫార్మ్ హౌస్‌లో తనిఖీ చేయగా 12 అట్ట పెట్టెల్లో రూ.11 కోట్లు నగదు బయటపడింది.భారీగా నగదు లభించడంతో లిక్కర్ స్కామ్‌లో సిట్‌కు పెద్ద ఆధారం దొరికినట్లు అయింది. అంతేకాకుండా సిట్ మొదటి నుంచి చెబుతున్నట్లు హైదరాబాద్ కేంద్రంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారిందని ఈ ఘటన రుజువు చేసిందని అంటున్నారు. లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏ40 వరుణ్ ప్రధాన అనుచరుడుగా చెబుతున్నారు. వరుణ్‌తో పాటు ఇదే కేసులో మరో ఏ12 చాణక్య లిక్కర్ స్కాంలో కమిషన్ డబ్బు వసూలు చేసేవారని సిట్ పోలీసులు చెబుతున్నారు.ఈ ఇద్దరిని గతంలోనే అరెస్టు



చేయగా, కమిషన్ కోసం వసూలు చేసిన డబ్బుపై ప్రశ్నించడంతో ఈ డంప్ బయటపడినట్లు తెలుస్తోంది. అయితే దొరికిన డబ్బు తమదని నిందితులు ఒప్పుకోకపోవచ్చు. తాము ఎలాంటి సమాచారం ఇవ్వకున్నా భయపెట్టి సంతకాలు చేయించారని కూడా రివర్స్ అలిగేషన్స్ చేయొచ్చు. ఈ నగదు సీజ్‌తోనే అంతా జరిగిపోతుందని అనుకోవడానికి అవకాశం ఏం లేదు. కానీ సిట్‌కు ఇదొక అస్త్రంగా మారొచ్చంటున్నారు.లిక్కర్ కేసులో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న ఊహాగానాలకు ఈ డెవలప్‌మెంట్స్ బలం చేకూరుస్తున్నాయి. పెద్దఎత్తున నగదు దొరకడంతో కీలక మలుపు తిరిగినట్లు అయింది. ఇప్పటివరకు అకౌంట్లలో ఉన్న బ్యాలెన్స్, ఆస్తులను, వస్తువులను జప్తు చేశారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు దొరికింది. ఇది కీలక ఆధారంగా..స్కామ్ జరిగిందని ప్రూవ్ చేయడానికి సిట్‌కు ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.అయితే ఈ పరిణామాలను బట్టి చూస్తే లిక్కర్ కేసులో త్వరలో పెద్ద తిమింగలం అరెస్ట్ పక్కా అంటూ టీడీపీ ఇస్తున్న లీకులు నిజం కాబోతున్నాయన్న టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేసింది సిట్. లిక్కర్ వ్యవహారంలో ఆయనే కీలక సూత్రధారుడని మొదటి నుంచి ఆరోపిస్తూ వస్తోన్న సిట్..9 నెలల తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసింది. ఇక నెక్ట్స్ అరెస్ట్‌కు పెద్ద గ్యాప్ ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే అరెస్ట్ అవుతారని ప్రచారంలో ఉన్న వారిలో ఇద్దరు వైసీపీ అగ్రనేతల వంతు కూడా రావొచ్చంటున్నారు.వైసీపీ అధినేత, ఆయనకు అత్యంత సన్నిహితుడిగా ఉండే వ్యక్తి..ఆ ఇద్దరికి ఉచ్చు బిగించే కార్యక్రమం వేగంగా జరుగుతోందన్న ప్రచారం బయలుదేరింది. అయితే అన్ని ప్రూఫ్స్ ఉన్నాయని..ఇంకా ఆధారాలు రాబట్టాల్సి ఉందని అంటున్నారు కూటమి పెద్దలు. త్వరలో మిథున్‌రెడ్డిని కస్టడీకి తీసుకుని విచారించి..ఆ తర్వాత కింగ్‌పిన్‌గా ఆరోపిస్తున్న నేతలకు నోటీసులు ఇస్తారన్న టాక్ నడుస్తోంది. ఏదైనా హైదరాబాద్ శివారులో దొరికిన నగదుతో లిక్కర్ కేసు మరో టర్న్ తీసుకోవడం పక్కా. నెక్ట్స్ సిట్ అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

## అమరావతిలో గోపిచంద్ అకాడమి

**విజయవాడ :** ఏపీ రాజధాని అమరావతిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని భావిస్తోన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్ సిటీ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు తన సింగపూర్ పర్యటనలో సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. అక్కడ అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు, చదువుతో పాటుగా క్రీడలలో ఎలా శిక్షణ ఇస్తున్నారనేదీ అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అలాగే అమరావతిలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీలను ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం ఇటీవల భూములు కూడా కేటాయించింది. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం అమరావతిలో 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఏపీ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు ఏపీలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం స్థలం కేటాయిస్తామని 2016లో అప్పుడు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు మాట ఇచ్చారు. అయితే ఆ తర్వాతి ఎన్నికలలో టీడీపీ ఓడిపోవటంతో ఇది వీలు కాలేదు. తాజాగా పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ కోసం 12 ఎకరాలు కేటాయించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీలోనే పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అయితే అమరావతిలో గోపీచంద్ అకాడమీ ఏర్పాటు కోసం ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయనే చెప్పాలి. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారు.అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో పుల్లెల గోపీచంద్ కూడా కనిపించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో పాటుగా గోపీచంద్ కూడా సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్‌ను అడిగి స్పోర్ట్స్ స్కూల్‌లో అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.చదువుతో పాటుగా ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను ఎలా విద్యార్థులకు అందించవచ్చనే దానిపై సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోనూ సింగపూర్ స్పోర్ట్స్ మోడల్ ఎలా అనుసరించవచ్చనే దానిపై చర్చించారు.

## సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు వెల్లడించారు. “2019–24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు. అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది. ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు. అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు. కానీ, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, ఏపీకి చంద్రబాబు ఉన్నారు. ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం.

**హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం**

ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా టీసీఎస్‌కు ఎకరా రూ.99పైసలకే భూమి కేటాయించాం. దీనిపై వైకాపా నేతలు కోర్టుకెళ్లారు. తక్కువ ధరకు భూముల్ని మేం హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం. ఉద్యోగాలు వస్తాయని రూ.99పైసలకే భూములు ఇస్తున్నాం. అందులో తప్పేంటి?వైకాపా తెచ్చిన పెట్టుబడులకంటే మా ప్రభుత్వం 14 నెలల్లో తెచ్చిన పెట్టుబడులే ఎక్కువ.

**పెట్టుబడులు రాకుండా ఈ–మెయిల్ పంపించారు**

ఏపీకి పెట్టుబడులు రాకుండా సింగపూర్ అధికారులకు మురళీ కృష్ణ అనే వ్యక్తి ఈ–మెయిల్ పంపించారు. రేపోమాపో ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని అందులో పేర్కొన్నారు. మురళీకృష్ణకు వైకాపా నేతలతో సంబంధాలున్నాయి. పెట్టుబడుల కోసం తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి. ఏపీలో మాత్రం పెట్టుబడులు రాకుండా కంపెనీలకు వైకాపా లేఖ రాస్తుంది. ఇలా లేఖలు పంపితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు?ఇలా చేస్తే నష్టపోయేది తెలుగువారే”అని మంత్రి లోకేశ్ అన్నారు.

## మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం




**విజయవాడ :** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది. మరోవైపు మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న రాజ్ కసిరెడ్డి, గోవిందప్ప బాలాజీతోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌తోపాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు వారిని విచారించారు. వాటి ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో బునేటి చాణక్య, వరుణ్, వినయ్ తదితరులు ఉన్నారు. ఇంకోవైపు.. ఎన్నికల ఫలితాల్లో కూటమి గెలవడంతో.. ఈ కేసుతో ప్రమేయమన్న పలువురు విదేశాలకు వెళ్లిపోయారు. వారిని సైతం వెనక్కి తీసుకు వచ్చేందుకు సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. అదీకాక.. రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. అందులో రూ. 11 కోట్లను నిన్న సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు: మాణికం ఠాగూర్

**అమరావతి:** ఏపీ మాజీ సీఎం, వైకాపా అధినేత జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త అని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ వ్యాఖ్యానించారు. మద్యం ముడుపుల కేసులో రూ.11 కోట్లు దొరకటంపై ఆయన స్పందించారు. “తొలి విడతలో రూ.11 కోట్ల మద్యం ముడుపులు పట్టుబడ్డాయి. జగన్ చేసిన దోపిడీ నగదు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉంది. మొత్తం రూ. 3,500 కోట్ల స్కామ్ జరిగింది. మద్యం ముడుపులతోనే సినిమాలు, ఆస్పత్రులు నిర్మించారు. ఆ డబ్బుతోనే షెల్ కంపెనీలు ఏర్పాటు చేశారు. ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగింది. జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు. ”అని విమర్శలు గుప్పించారు.

## ఆగస్టు 2న ‘అన్నదాత సుఖీభవ’

-మొదటిపేజీ తరువాయి

చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000లను 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు ‘అన్నదాత సుఖీభవ’తో లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయనుంది. కాగా, ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో ‘అన్నదాత సుఖీభవ’ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు.

రాజధానిపై సమీక్ష..

ఏపీ రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్–బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతోపాటు అమరావతిలో బయోడైవర్సిటీ ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ నిధులను పక్కదోవ పట్టించారు

-మొదటిపేజీ తరువాయి

చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని ఆయన్ను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మండిపడ్డారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా, చంద్రబాబు మానవత్వంతో సీఎం సహాయనిధిని పునరుద్ధరించారని గుర్తుచేశారు. జగన్ హయాంలో ఆస్పత్రుల యాజమాన్యాలకు చెల్లించాల్సిన నిధులను సైతం కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర విధ్వంసంతో పాటు ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని విమర్శించారు

# బిజినెస్

## మగువలకు ఉపశమనం..

## భారీగా తగ్గిన వెండి..?



ప్రస్తుతం వెండి ధర భారీగా తగ్గింది. అలాగే బంగారం కూడా తగ్గుముఖం పట్టింది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ఇక బంగారం, వెండి ధరల విషయంలో ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పడం కష్టమనే చెప్పాలి. దేశీయ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నడుమ మన సూచీలు నష్టాల బాట పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్? ఎఫెక్ట్‌కు రెండు రోజుల లాభాలు ఆవిరవుతున్నాయి. ట్రెడింగ్?లో 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 535 పాయింట్ల నష్టంతో 80,946 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 157 పాయింట్లు క్షీణించి 24,696 వద్ద ఉంది. అలాగే అంతర్జాతీయ మార్కెట్?లో కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. ఇక వెండి ధర భారీగా తగ్గింది. కిలో సిల్వర్‌పై ఏకంగా 2000 రూపాయల వద్ద తగ్గింది. దేశీయంగా కిలో వెండి ధర రూ. 1 లక్ష 15 వేలు ఉండగా, హైదరాబాద్, కేరళ, చెన్నైలలో మాత్రం కిలో వెండి 1 లక్ష 25 వేల వద్ద ఉంది. ఇక బంగారం విషయానికొస్తే తులం బంగారంపై 450 రూపాయలు తగ్గి ప్రస్తుతం లక్ష రూపాయల వద్ద ఉంది. చాలా నగరాల్లో ఇదే ధరతో కొనసాగుతున్నాయి.

## ఇక ఆయుర్వేద రంగంలో ముఖేష్ అంబానీ



పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఇప్పుడు ఆయుర్వేదంలోకి అడుగుపెట్టారు. రిలయన్స్ రిటైల్-లింక్డ్ బ్యూటీ ప్లాట్‌ఫామ్ 'తిరా' కొత్త బ్యూటీ బ్రాండ్‌ను ప్రారంభించింది. ఈ బ్రాండ్ పేరు పురవేద. ఈ బ్రాండ్ ఆయుర్వేదం ఆధారంగా రూపొందించారు. పురవేద నాలుగు విభిన్న శ్రేణులతో ప్రారంభమైంది. కంపెనీ ఈ చర్య బాబా రాందేవ్ కంపెనీ పతంజలితో సహా అనేక ఆయుర్వేద కంపెనీలతో పోటీపడుతుంది. ఈ బ్రాండ్ ద్వారా, తిరా వినియోగదారులకు ఉత్తమ సౌందర్య ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. తిరా సహ వ్యవస్థాపకురాలు, %జజుూ% భక్తి మోడీ లాంచ్ సందర్భంగా మాట్లాడుతూ.. 'పురవేదను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఈ బ్రాండ్ భారతదేశ వారసత్వం, ఆవిష్కరణల మిశ్రమం. తిరాలో అందానికి అతీతంగా, స్వీయ సంరక్షణకు ప్రజలను ప్రేరేపించే బ్రాండ్‌లను ముందుకు తీసుకురావాలనుకుంటున్నాము. అని అన్నారు. పురవేద ఉత్పత్తులు సాంప్రదాయకమైనవి కానీ ఆధునిక పద్ధతిలో తయారు చేస్తారు. ఈ బ్రాండ్‌లో చర్మ సంరక్షణ , జుట్టు సంరక్షణ, శరీర సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. కంపెనీ మొత్తం 50 కంటే ఎక్కువ ఉత్పత్తులతో ప్రారంభమైంది. ఈ ఉత్పత్తులను నాలుగు వేర్వేరు శ్రేణులుగా విభజించారు. ఈ శ్రేణుల పేర్లు ధర, నియమం, సామ, ఉర్జా. వివిధ శ్రేణులలో వేర్వేరు పదార్థాలు ఉపయోగించారు. పురవేద ఉత్పత్తులను తిరా దుకాణాలు, తిరా వెబ్‌సైట్ నుండి కొనుగోలు చేయవచ్చు.


# అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 31 :** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహిం చారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లోని ఛాంబర్ నందు గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, వ్యవసాయ శాఖ జెడి మురళి కృష్ణ, వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమం నిర్వహణ కోసం సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించను న్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,11,628 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటి వరకు 2,04,971 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 6,644 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 13 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2, 000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరుగుతుందన్నారు. అన్ని సచివాలయాల స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌లోని "మీ స్థితిని తెలుసుకోండి" ఎంపిక ద్వారా రైతులు అర్హత మరియు అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చన్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్‌ను బ్యాంకు అకౌంట్‌కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు.

# భార్యభర్తల కోసం బెస్ట్ పోస్టాఫీస్ స్కీమ్..!

పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం తక్కువ రిస్క్‌తో ఎక్కువ రాబడిని అందిస్తుంది. ప్రభుత్వ హామీతో కూడిన ఈ పథకంలో 5 సంవత్సరాల మెచ్యూరిటీ పీరియడ్ ఉంటుంది. కనీసం రూ.1000 పెట్టుబడితో ప్రారంభించవచ్చు. 80జ కింద పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది. మీరు ఎటువంటి రిస్క్ లేకుండా మీ డబ్బును పెంచుకోవాలనుకుంటే పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం బెస్ట్ ఆప్షన్. ఇది ప్రభుత్వ హామీ ఉన్న పథకం, ఇది 5 సంవత్సరాలలో మెచ్యూరిటీ పూర్తి అవుతుంది. మీకు పదవీ విరమణ డబ్బు, భూమి అమ్మకం ద్వారా వచ్చిన నిధులు లేదా పెద్ద మొత్తంలో డబ్బు ఉంటే దానిని చీూజలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి వడ్డీని పొందవచ్చు. దీనిలో రాబడి స్థిరంగా ఉంటుంది, మీ డబ్బు పూర్తిగా సురక్షితం. మీరు సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లి KYC, అవసరమైన పత్రాలను సమర్పించి ఈ ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఒంటరిగా ఖాతా తెరవవచ్చు లేదా మీకు కావాలంటే, మీరు ఉమ్మడి ఖాతాను కూడా తెరవవచ్చు. దీనిలో గరిష్టంగా ముగ్గురు పెద్దలు చేరవచ్చు. 10



సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు కూడా వారి స్వంత ఖాతాను తెరవవచ్చు. పిల్లవాడు చిన్నవాడైతే లేదా మానసిక అనారోగ్యంతో ఉంటే, అతని సంరక్షకుడు అతని పేరు మీద ఖాతాను తెరవవచ్చు. మీరు కుటుంబంలోని ఏ సభ్యుడిని అయినా నామినీగా చేయవచ్చు. ఈ పథకంలో మీకు కావలసినన్ని ఖాతాలను తెరవవచ్చు. కనీస పెట్టుబడి కేవలం రూ.1,000, గరిష్ట మొత్తానికి పరిమితి లేదు. మీకు కావలసినంత పెట్టుబడి పెట్టండి. దీనిలో చేసిన పెట్టుబడి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జ కింద పన్ను మినహాయింపు పరిధిలోకి వస్తుంది. మీరు ఒక సంవత్సరంలో రూ.1.5 లక్షల వరకు పన్ను లేకుండా పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం ఈ పథకం సంవత్సరానికి 7.7 శాతం వడ్డీని ఇస్తుంది, ఇది కాంపౌండింగ్‌తో పెరుగుతూనే ఉంటుంది. వడ్డీ మొత్తం 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మాత్రమే అందుతుంది. మొదటి 4 సంవత్సరాల వడ్డీని తిరిగి పెట్టుబడి పెడతారు, దానిపై పన్ను మినహాయింపు లభిస్తుంది, కానీ 5వ సంవత్సరం వడ్డీపై పన్ను విధించబడుతుంది. అలాగే మీకు ఎప్పుడైనా డబ్బు అవసరమైతే మీరు మీ చీూజ ని బ్యాంకు లేదా చీదీఖీజ లో తాకట్టు పెట్టి రుణం తీసుకోవచ్చు. ఈ విధంగా మీరు మీ పొదుపును కోల్పోవాల్సిన అవసరం ఉండదు. అయితే పెట్టుబడిదారుడి మరణం లేదా కోర్టు ఉత్తర్వు వంటి కొన్ని పరిస్థితులలో తప్ప ఖాతాను 5 సంవత్సరాల ముందు మూసివేయలేరు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులైతే ఉమ్మడి ఖాతా తెరవడం ద్వారా మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. ఇద్దరూ కలిసి రూ.9 లక్షలు పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాల తర్వాత మీకు దాదాపు రూ.13,04,130 లభిస్తుంది.

# రహానేపై వేటు.. కేకేఆర్ కెప్టెన్‌గా టీమిండియా ఓపెనర్!

టీమిండియా స్టార్ బ్యాటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు కేఎల్ రాహుల్‌కు సంబంధించి ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతోంది. ఐపీఎల్-2026కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ట్రేడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తుందన్నది ఆ వార్త సారాంశం. ఐపీఎల్-2025 మెగా వేలంలో ఈ కర్ణాటక ఆటగాడిని రూ.14 కోట్ల భారీ ధరకు ఢిల్లీ సొంతం చేసుకుంది. రాహుల్ తన ధరకు తగ్గ న్యాయం చేశాడు. గత సీజన్‌లో 13 మ్యాచ్‌లు ఆడి 539 పరుగులతో లీడింగ్ రన్‌స్కోరర్‌గా నిలిచాడు.

**కేకేఆర్ అట్టర్ ఫ్లాప్..**



అయితే ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ మాత్రం దారుణ ప్రదర్శన కనబరిచింది. అజింక్య రహానే సారథ్యంలోని కేకేఆర్ 14 మ్యాచ్‌లు ఆడి కేవలం ఐదింట మాత్రమే విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నైట్‌రైడర్స్ నిలిచింది. ఈ క్రమంలోనే రాహుల్‌ను ఎలాగైనా ట్రేడ్ చేసుకుని తమ జట్టు పగ్గాలను అప్పగించాలని కేకేఆర్ మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా కేకేఆర్ ప్రస్తుత జట్టులో భారత వికెట్ కీపర్ ఒక్కరు కూడా లేరు. జట్టులోని ఇద్దరు కీపర్లు(క్వింటన్ డికాక్, రహ్మానుల్లా గుర్బాజ్) విదేశాలకు చెందినవారే. అయినా వీరిద్దరూ తమ స్థాయికి తగ్గప్రదర్శన చేయడంలో విఫలమయ్యారు. అందుకే రాహుల్‌ను తీసుకుంటే కెప్టెన్‌గా, వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా ఉపయోగపడతాడని కేకేఆర్ యోచిస్తోంది. కానీ రాహుల్ వంటి అద్భుతమైన ఆటగాడిని ట్రేడ్ చేసుకునేందుకు ఢిల్లీ క్యాపిటల్స్ ఒప్పుకొంటుందో లేది వేచి చూడాలి. మరోవైపు చంద్రకాంత్ పండిత్ కేకేఆర్ హెడ్‌కోచ్‌కు రాజీనామా చేశాడు. అతడి స్థానంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్‌ను ప్రధాన కోచ్‌గా నియమించేందుకు కేకేఆర్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ ఐపీఎల్-2026 మినీ వేలం ఈ ఏడాది డిసెంబర్‌లో జరిగే అవకాశముంది.

# స్పోర్ట్స్

## 15వ సారి టాస్ ఓడిన టీమిండియా.. 32,768 సార్లకు ఒకసారి ఇలా



ఓవల్: అంతర్జాతీయ మ్యాచుల్లో టీమిండియా వరుసగా 15వ సారి టాస్ ఓడింది. ఇవాళ ఓవల్‌లో ఇంగ్లండ్‌తో ప్రారంభమైన అయిదో టెస్టులోనూ శుభమన్ గిల్ టాస్ ఓడిపోయాడు. ఈ సిరీస్‌లో అయిదు మ్యాచుల్లోనూ అతను టాస్‌ను కోల్పోయాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి వరుసగా ఇండియా 15 టాస్‌లను ఓడింది. క్రికెట్ చరిత్రలో ఇదో కొత్త రికార్డు. ఓ జట్టు వరుసగా అన్ని సార్లు టాస్ ఓడిపోవడం ఇదే మొదటిసారి. 32,768 సార్లకు ఒకసారి ఇలా జరిగినట్లు విశ్లేషకులు అంచనా వేశారు. అంటే 0.003 శాతం ఇలా జరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. రోహిత్ శర్మ నుంచి కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన గిల్.. ఇంగ్లండ్ సిరీస్‌లో వరుసగా అయిదు టెస్టుల్లో టాస్ ఓడాడు. అంతకముందు అంతర్జాతీయ మ్యాచుల్లో ఇండియా రెండు టీ20, 8 వన్డేల్లోనూ టాస్‌ను కోల్పోయింది. అయితే 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఓ జట్టు అన్నింటిలో టాస్‌ను కోల్పోవడం ఇది 14వసారి. 2018లో ఇంగ్లండ్‌లో టూర్ చేసిన ఇండియా అన్ని మ్యాచుల్లో టాస్ ఓడింది. ఇవాళ ఓవల్‌లో ప్రారంభమైన టెస్టులో తాజా సమాచారం ప్రకారం ఇండియా 17 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 44 రన్స్ చేసింది.

# ఇంగ్లండ్‌తో ఐదో టెస్టు.. వాషింగ్టన్ సుందర్‌కు నో ఛాన్స్?

భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్టు లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం ఇండియన్ ప్లేయింగ్ ఎలెవన్‌ను భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా ఎంపిక చేశాడు. తన ఎంచుకున్న జట్టులో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు చోప్రా చోటు ఇవ్వలేదు. అతడి స్థానంలో కుల్దీప్ యాదవ్‌కు అతడు అవకాశమిచ్చాడు.

**టాప్ ఆర్డర్‌లో నో ఛేంజ్**



గత నాలుగు మ్యాచ్‌లనే భారత ఇన్నింగ్స్‌ను రాహుల్, యశస్వి జైశ్వాల్ ప్రారంభించాలి. మూడో స్థానంలో సాయిసుదర్శన్ బ్యాటింగ్ రావాలి. ఒకవేళ అతడు ఆడకపోతే కరుణ్ నాయర్‌కు అవకాశం దక్కుతుంది. నాలుగో స్థానంలో కెప్టెన్ గిల్ బ్యాటింగ్‌కు వస్తాడు. అందులో ఎటువంటి సందేహం లేదు. రిషబ్ పంత్ జట్టులో ఉండి ఉంటే ఐదో స్థానం కోసం ఎలాంటి టెన్షన్ ఉండేది కాదు. ఇప్పుడు అతడు స్థానంలో ధ్రువ్ జురెల్ వస్తాడు. జురెల్‌ను పంత్ ప్లేస్‌లో బ్యాటింగ్‌కు పంపి, ఆరేడు స్థానాల్లో వరుసగా జడేజా, సుందర్‌ను ఆడిస్తారో లేదా మార్పులు చేస్తారో వేచి చూడాలి.

**గెలవాల్సిందే..**

ఈ మ్యాచ్‌లో భారత్ గెలవకపోతే సిరీస్‌ను కోల్పోతుంది. ఈ టెస్టులో టీమిండియా గెలవాలంటే కచ్చితంగా 20 వికెట్లు పడగొట్టాల్సిందే. కాబట్టి బ్యాటింగ్ కంటే బౌలింగ్ డెప్త్‌ను పెంచుకుంటే బాగుంటుంది. అందుకోసం ఆల్‌రౌండర్లను జట్టులో తగ్గించాలి. వాషింగ్టన్ సుందర్ బదులుగా కుల్దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్‌ను ఆడించండి. జట్టులో నలుగురు సరైన బౌలర్లు ఉంటే చాలు. వారితో పాటు జడేజా ఐదో బౌలింగ్ ఆప్షన్‌గా ఉంటాడు అని తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు.

**ఐదో టెస్టుకు చోప్రా ఎంచుకున్న జట్టు**

కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్, సాయిసుదర్శన్, శుబ్‌మన్ గిల్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143